1St Year Happy Work Anniversary.

RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 220 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 07 జూలై 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 220 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 07 July 2025 PAGES : 8 PRICE : 3/-

## నేడు నెల్లూరులో మంత్రి లోకేశ్ పర్యటన..

ప్రసిద్ధ బారాషహీద్ దర్గా రొట్టెల పండుగకు హాజరు

వీఆర్ మున్సిపల్ హైస్కూల్‌ను ప్రారంభించనున్న లోకేశ్

నెల్లూరు సిటీ నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 06)

రాష్ట్ర ఐటీ, మానవ వనరులు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సోమవారం నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన నెల్లూరు నగరంలో జరిగే ప్రసిద్ధ బారాషహీద్ దర్గా రొట్టెల పండుగలో పాల్గొననున్నారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన ఈ వేడుకకు హాజరుకానుండటంతో పార్టీ వర్గాలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాయి.

అధికారికంగా విడుదలైన పర్యటన వివరాల ప్రకారం, మంత్రి లోకేశ్ సోమవారం ఉదయం తన పర్యటనను ప్రారంభిస్తారు. ఉదయం 9 గంటలకు నెల్లూరు నగరంలోని వీఆర్ మున్సిపల్ హైస్కూల్‌ను ఆయన ప్రారంభిస్తారు. అనంతరం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నెల్లూరు సిటీ నియోజకవర్గానికి చెందిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో, ఆ తర్వాత సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొని దిశానిర్దేశం చేస్తారు. సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల మధ్య బారాషహీద్ దర్గాలో జరిగే రొట్టెల పండుగ కార్యక్రమంలో పాల్గొని, తన పర్యటనను ముగిస్తారు.

## ఏపీ రాజధానికి మలివిడతలో
# 34,964 ఎకరాల భూసమీకరణ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 06)

రాజధాని అమరావతి నిర్మాణానికి మలివిడతలో 13 గ్రామాల పరిధిలో 34,964 ఎకరాల భూసమీకరణకు ప్రతిపాదనకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సీఆర్‌డీఏ 50వ సమావేశంలో ఆమోదం తెలిపారు. దీనిలో పట్టాభూమి 26,369.5 ఎకరాలు, ప్రభుత్వభూమి 5,207.42 ఎకరాలు ఉంది. మిగతావి ఎసైన్డ్, ఇతర కేటగిరీల భూములు. ఈ భూముల సమీకరణకు 16 ప్రత్యేక యూనిట్లు ఏర్పాటు చేయబోతున్నారు. 16 మంది డిప్యూటీ కలెక్టర్లు, 16 మంది తహసీల్దార్లు సహా పలువురు అధికారుల్ని నియమిస్తారు. 5వేల ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం, 2,500 ఎకరాల్లో అంతర్జాతీయ క్రీడానగరం, 2,500 ఎకరాల్లో స్మార్ట్ ఇండస్ట్రీస్ ఏర్పాటుకు ప్రభుత్వం ఈ భూముల్ని సమీకరించనుంది.



ఇప్పటికే గ్రామసభలు నిర్వహించగా, భూములిచ్చేందుకు రైతులు అంగీకారం తెలిపారు, రాజధాని అమరావతిలో 33 వేల ఎకరాల సమీకరణకు అమలుచేసిన ప్యాకేజీనే మలివిడత భూసమీకరణకూ వర్తింపజేస్తూ ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీచేసింది.

### రాజధానిలో 58 ఎకరాల్లో నివాస, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులు

రాజధాని అమరావతిలోని మూడు ప్రాంతాల్లో నివాస, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టబోతున్నారు. ఫైనాన్స్, స్పోర్ట్స్ సిటీల్లో మందడం, రాయపూడి, పిచ్చుకలపాలెం సమీపంలో దాదాపు 58 ఎకరాల్లో ఈ హై డెన్సిటీ రెసిడెన్షియల్ జోన్, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) విధానంలో చేపడతారు. వీటికి టెండర్లు పిలిచేందుకు సీఆర్‌డీఏ సమావేశంలో ఆమోదం తెలిపారు. -మిగతా 2లో

## ఆరో తరం వరకు ఓసీఐ కార్డులు

ట్రినిడాడ్ టొబాగో ప్రవాసులకు వర్తింపు

ఆరు ఒప్పందాలపై మోదీ సమక్షంలో సంతకాలు

ట్రినిడాడ్-టొబాగో పార్లమెంటును ఉద్దేశించి మాట్లాడుతున్న ప్రధాని మోదీ




(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 06)

పోర్ట్ ఆఫ్ స్పెయిన్: ట్రినిడాడ్-టొబాగో జనాభాలో దాదాపు 40% మంది వరకు భారత సంతతివారే ఉన్నారని, వారిలో ఆరో తరంవారి వరకు 'దేశాంతర భారత పౌరసత్వం' (ఓవర్సీస్ సిటిజన్‌షిప్ ఆఫ్ ఇండియా-ఓసీఐ) కార్డులు జారీచేస్తామని భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. అయిదు దేశాల పర్యటనలో భాగంగా శుక్రవారం ట్రినిడాడ్-టొబాగోకు వచ్చిన ఆయన.. ఈ దేశ ప్రధాని కమ్లా పర్సాద్ బిసెసర్‌తో చర్చలు జరిపారు. మౌలిక సదుపాయాలు, సంస్కృతి, క్రీడాకారులకు శిక్షణ, ఔషధాల రంగాల్లో సహకారం పెంపునకు ఆరు ఒప్పందాలపై ఇరుదేశాలూ సంతకాలు చేశాయి. రక్షణ, వ్యవసాయం, ఆరోగ్య రక్షణ, డిజిటల్ రూపాంతరీకరణ, ఏకీకృత చెల్లింపుల వ్యవస్థ, సామర్థ్య పెంపు వంటి రంగాల్లో రెండు దేశాలూ కలిసి పనిచేయడానికి ఉన్న అవకాశాలపై ఇద్దరు నేతలు చర్చించుకున్నారు. ఐరాస భద్రత మండలిని విస్తరించి భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించాలన్న అంశానికి బిసెసర్ పూర్తి మద్దతు ప్రకటించారు. ట్రినిడాడ్-టొబాగోకు చెందిన క్రీడాకారిణులకు క్రికెట్‌లో కావాల్సిన శిక్షణను భారత్‌లో అందిస్తామని మోదీ ప్రకటించారు. -మిగతా 2లో

## లోక్ అదాలత్‌లకు భారీ స్పందన

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 06)

జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన లోక్ అదాలత్‌లకు భారీ స్పందన లభించింది. శనివారం ఒక్క రోజే 78,168కి పైగా కేసులు పరిష్కారమయ్యాయి. రూ.65 కోట్ల పరిహారం చెల్లింపునకు అవార్డులు జారీచేశారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, ఏపీ న్యాయసేవాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షుడు జస్టిస్ రవినాథ్ తిల్హరీ, హైకోర్టు న్యాయసేవల కమిటీ అధ్యక్షులు జస్టిస్ ఆర్.రఘునందన్‌రావు మార్గదర్శకాల్లో రాష్ట్రంలోని దిగువ -మిగతా 2లో




## ఇజ్రాయెల్‌తో యుద్ధం తర్వాత తొలిసారి బహిరంగంగా కనిపించిన ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 06)

నెలల తరబడి కొనసాగిన ఉత్కంఠకు తెరపడింది. ఇజ్రాయెల్ వైమానిక దాడుల నేపథ్యంలో అజ్ఞాతంలోకి వెళ్లారంటూ ప్రచారం జరిగిన ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ ఎట్టకేలకు బహిరంగంగా కనిపించారు. శనివారం టెహ్రాన్‌లో జరిగిన 'అషురా' మతపరమైన కార్యక్రమంలో ఆయన పాల్గొని, తన ఆచూకీపై నెలకొన్న ఊహాగానాలకు ముగింపు పలికారు.

ఇజ్రాయెల్‌తో జూన్ 13న మొదలైన 12 రోజుల వైమానిక యుద్ధం ఇరాన్‌ను తీవ్రంగా దెబ్బతీసింది. ఈ దాడుల్లో పలువురు ఉన్నత సైనిక అధికారులు, అణు శాస్త్రవేత్తలు మరణించారు. ఈ క్లిష్ట సమయంలో ఖమేనీ బహిరంగ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. భద్రతా కారణాల రీత్యా ఆయనను సురక్షిత ప్రాంతానికి తరలించారని వార్తలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో ఆయన కేవలం ముందుగా రికార్డ్ చేసిన వీడియో సందేశాల ద్వారానే ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. దీంతో ఆయన భద్రతపై అంతర్జాతీయంగా ఆందోళన వ్యక్తమైంది.

తాజాగా, షియా ముస్లింలకు అత్యంత పవిత్రమైన 'అషురా' రోజున టెహ్రాన్‌లోని ఓ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమానికి ఖమేనీ హాజరయ్యారు. తన సంప్రదాయ నల్లని వస్త్రధారణలో ఆయన వేదిక వద్దకు నడిచి వస్తున్న దృశ్యాలను ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ ప్రసారం చేసింది. ఆ సమయంలో అక్కడున్న వారు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఇజ్రాయెల్‌తో ఉద్రిక్తతలు పెరిగిన తర్వాత ఆయన బహిరంగంగా కనిపించడం ఇదే తొలిసారి. ఈ పరిణామం ద్వారా దేశంలో పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని, నాయకత్వం బలంగా ఉందని చెప్పే ప్రయత్నం చేసినట్టు విశ్లేషకులు భావిస్తున్నారు.

## గుజరాత్‌లో దేశ తొలి సహకార వర్సిటీ శంకుస్థాపన చేసిన అమిత్ షా




ఆణంద్ జిల్లాలో జరిగిన సభలో మాట్లాడుతున్న కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి అమిత్ షా

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 06)

దేశంలో మొట్టమొదటి సహకార రంగ విశ్వవిద్యాలయానికి కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి అమిత్ షా గుజరాత్‌లోని ఆణంద్ జిల్లాలో శనివారం శంకుస్థాపన చేశారు. దేశ సహకార ఉద్యమ ఆద్యుల్లో ఒకరు, అమూల్ సహకార సంఘ వ్యవస్థాపకుల్లో ఒకరైన త్రిభువన్ కిషిభాయ్ పటేల్ పేరుతో ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడి జల, భూ నిర్వహణ సంస్థ ప్రాంగణ పరిసరాల్లో ఈ విశ్వవిద్యాలయాన్ని 125 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్నారు. త్రిభువన్ సహకారి విశ్వవిద్యాలయం(టీఎస్‌యూ) అనే పేరుతో ఏర్పాటుచేస్తున్న ఈ విద్యా సంస్థ నిర్మాణం కోసం రూ.500 కోట్లు వ్యయం చేయనున్నారు. సహకార రంగంలో బంధుప్రీతిని ఈ విశ్వ విద్యాలయం నివారిస్తుందని ఈ సందర్భంగా అమిత్ షా అన్నారు. గతంలో సహకార రంగ ఉద్యోగాల్లో నియామకం జరిగిన తర్వాతే శిక్షణ ఇచ్చేవారని, ఈ విశ్వ విద్యాలయ ఆవిర్భావం తర్వాత కేవలం శిక్షణ పొందిన అభ్యర్థులకే ఉద్యోగాలుంటాయని ఆయన చెప్పారు. తిభువన్ సహకారి విశ్వ విద్యాలయం సహకార రంగ అవసరాలను పూర్తిచేసే నైపుణ్యాలు అందించడానికి శిక్షణ ఇస్తుందని ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రభాయ్ పటేల్, కేంద్ర సహకార శాఖ సహాయ మంత్రులు కిషన్‌పాల్ గుర్జర్, మురళీధర్ మొహోల్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సిద్ధరామయ్య క్షమాపణలు చెప్పాల్సిందే

దర్యాప్తులో టీకాలకు, మరణాలకు సంబంధం లేదని తేల్చిన నిపుణులు

సీఎం సిద్ధరామయ్య ప్రజలకు క్షమాపణ చెప్పాలని బీజేపీ డిమాండ్

సీఎం వ్యాఖ్యలు బాధ్యతారహితమన్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 06)

కొవిడ్ టీకాల వల్లే గుండెపోటు మరణాలు సంభవిస్తున్నాయంటూ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేకుండా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా మాట్లాడటం అత్యంత బాధ్యతారాహిత్యమని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తీవ్రంగా ఖండించారు. ప్రధాని మోదీపై రాజకీయ అక్కసుతోనే 'మేడిన్ ఇండియా' వ్యాక్సిన్‌పై కాంగ్రెస్ నిరాధార ఆరోపణలు చేస్తోందని, ఇందుకుగాను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.



**అసలేం జరిగిందంటే..!**

కొద్ది రోజుల క్రితం కర్ణాటకలోని హాసన జిల్లాలో 20 మందికి పైగా గుండెపోటుతో -మిగతా 2లో

## దలైలామా శాంతికి రూపం

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 06)

టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామా శాంతికి రూపమని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. బౌద్ధ ఆధ్యాత్మిక గురువు జన్మదినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రధాని ఎక్స్‌లో పోస్టు పెట్టారు. "పవిత్ర ఆధ్యాత్మిక గురువు దలైలామా 90వ జన్మదినం సందర్భంగా 140 కోట్ల మందితో కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. ప్రేమ, కరుణ, ఓర్పు, నైతిక క్రమశిక్షణకు ఆయన బలమైన చిహ్నం. మతాలకు అతీతంగా ఆయనిచ్చే సందేశం ప్రజలను ప్రభావితం చేస్తుంది. ఆయన దీర్ఘాయుష్షుతో ఉండాలని ప్రార్థిస్తున్నాను" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా దలైలామాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. "ఆధ్యాత్మిక గురువు దలైలామాకు 90వ జన్మదిన శుభాకాంక్షలు. సమైక్యత, శాంతి, కరుణ సందేశాలతో ప్రపంచంలో ఆయన స్ఫూర్తిని నింపుతూనే ఉండాలి" అని తన సందేశంలో ఆకాంక్షించారు.



మరోవైపు 90వ పుట్టిన రోజు సందర్భంగా దలైలామా మాట్లాడుతూ "మానవతా విలువలు, మత శాంతి ప్రచారం చేయడానికి నేను కట్టుబడి ఉంటాను. టిబెట్ సంస్కృతి ప్రపంచానికి మానసిక ప్రశాంతత, కరుణను అందిస్తుంది" అని పేర్కొన్నారు.

ఇటీవల తన వారసుడి -మిగతా 2లో

మొదటి పేజీ తరువాయి

## ఏపీ రాజధానికి మలివిడతలో

# 34,964 ఎకరాల భూసమీకరణ

పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ, ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. అథారిటీ నిర్ణయాల్ని మంత్రి నారాయణ విలేకర్లకు వివరించారు.

ముఖ్యాంశాలు..

అమరావతిలో ఇప్పటివరకు భూములు కేటాయించిన నాలుగు ఫైవ్‌స్టార్ హోటళ్లకు అనుబంధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి భూములు కేటాయిస్తారు. 10వేల మందికిపైగా కూర్చునే సామర్థ్యంతో నిర్మించే సెంటర్‌కి 2.5 ఎకరాలు, 7,500 నుంచి 10వేల సామర్థ్యంతో చేపట్టే ప్రాజెక్టులకు 2 ఎకరాలు, 7,500 కంటే తక్కువ సామర్థ్యం గల ప్రాజెక్టులకు ఒక ఎకరం చొప్పున కేటాయిస్తారు.

మందడంలో వివాంతా, హిల్టన్ హోటళ్లకు, తుళ్లూరులో హయత్ రీజెన్సీ, లింగాయపాలెంలోని నోవోటెల్‌కు ఇప్పటికే భూములు కేటాయించారు. వాటికి సమీపంలో కన్వెన్షన్ సెంటర్లు నిర్మిస్తారు.

అంతర్జాతీయ విమానాశ్రయం లాంటి అవసరాలకు అమరావతి, పెదకూరపాడు, తుళ్లూరు మండలాల్లో 34,964 ఎకరాల భూములు సమీకరించేందుకు అథారిటీ ఆమోదం తెలిపింది. దానిలో మొదట 20,494 ఎకరాల సమీకరణకు నోటిఫికేషన్ జారీచేస్తారు.

అమరావతిలో నిర్మాణ పనులకు వచ్చే రెండేళ్లలో 160 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరమని అంచనా వేశారు. ఎస్ఎస్ఆర్ ధరల ప్రకారమే నిర్మాణ సంస్థలకు ఇసుక సరఫరా చేసేందుకు ప్రకాశం బ్యారేజీ ఎగువన పూడికతీత పనులు చేపట్టాలని నిర్ణయం. దీని కోసం రెండు కమిటీల ఏర్పాటు.

అమరావతిలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక చిహ్నాలు ఏర్పాటుచేయాలని ముఖ్యమంత్రి ఆదేశం.

అమరావతిలో సీఆర్‌డీఏ కార్యాలయ భవనం ఆగస్టు 15లోగా ప్రారంభం.

విమానాశ్రయంపై కేంద్రంతో సంప్రదించండి

అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంపై కేంద్రంతో సంప్రదింపులు జరపాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీచేశారు. రాజధానిలో ఏ ప్రాజెక్టూ ఆలస్యం కావడానికి వీల్లేదని, కొత్తగా వచ్చే ప్రాజెక్టులకు వేగంగా అనుమతులివ్వాలని స్పష్టంచేశారు. నిర్మాణ పనులు సరిగ్గా చేయని సంస్థలకు నోటీసులిచ్చి వివరణ తీసుకోవాలన్నారు. గడువులోగా పనులు పూర్తిచేసేలా నిర్దేశించాలని తెలిపారు.

కిమ్స్ వైద్య కళాశాలకు 25 ఎకరాలు

రాజధానిలో వైద్య కళాశాల ఏర్పాటుకు కిమ్స్ సంస్థకు ప్రభుత్వం 25 ఎకరాలు కేటాయించింది. సీఎం అధ్యక్షతన శనివారం జరిగిన సీఆర్‌డీఏ సమావేశంలో.. రాజధానిలో ఏడు సంస్థలకు కొత్తగా 32.40 ఎకరాలు కేటాయించారు. భాజపా కార్యాలయానికి ఏడాదికి రూ.వెయ్యి లీజు చెల్లించే ప్రాతిపదికన 2 ఎకరాలు కేటాయించారు. 2014-19 మధ్య భూ కేటాయింపులు జరిగిన ఆరు సంస్థలకు చిన్నపాటి సవరణలతో కేటాయింపులు కొనసాగించారు. వాటిలో సీబీఐ, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ, ఎంఎస్‌కే ప్రసాద్ ఇంటర్నేషనల్ క్రికెట్ అకాడమీ వంటి సంస్థలు ఉన్నాయి. గెయిల్‌కి, అంబికా సంస్థకు గతంలో చేసిన కేటాయింపుల్ని రద్దుచేశారు.

## లోక్ అదాలత్‌లకు భారీ స్పందన

న్యాయస్థానాల్లో 411 లోక్ అదాలత్ బెంచ్‌లు నిర్వహించారు. రాజీకి అవకాశమున్న పలుకేసులను ఇరువర్గాల మధ్య సామరస్య పూర్వకంగా పరిష్కరించారు. హైకోర్టు ప్రాంగణంలో ఏపీ హైకోర్టు న్యాయసేవల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో జస్టిస్ కుంచం మహేశ్వరరావు, జస్టిస్ వై.లక్ష్మణరావు పాల్గొన్నారు. 135 కేసులను పరిష్కరించారు. రూ.3.85 కోట్ల పరిహారం అందజేసేందుకు అవార్డులు జారీచేశారు. లోక్ అదాలత్ విజయవంతం కావడానికి సహకరించినవారికి ఏపీ న్యాయసేవాధికార సంస్థ సభ్యకార్యదర్శి బీఎస్‌వీ హిమబిందు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆరో తరం వరకు ఓసీఐ కార్డులు

ప్రస్తుత వాస్తవాలను ప్రతిబింబించేలా ఐరాసలో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని నేతలిద్దరూ గట్టిగా అభిప్రాయపడ్డారు. ప్రపంచంలో పలుచోట్ల ఉద్రిక్తతలు, ఘర్షణలు తలెత్తుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో చర్చలు, దౌత్యం ద్వారానే ముందుకు వెళ్లాలని నేతలు అభిప్రాయపడినట్లు సంయుక్త ప్రకటన తెలిపింది. ట్రినిడాడ్-టొబాగో అధ్యక్షురాలు క్రిస్టీన్ కర్లా కంగాలూతోనూ మోదీ సమావేశమయ్యారు. అక్కడి పార్లమెంటును సందర్శించినప్పుడు సభాపతి కుర్చీ గురించి ప్రస్తావిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. బ్రిటిష్ పాలన నుంచి బయటపడిన ట్రినిడాడ్-టొబాగోకు 1968లో భారత ప్రభుత్వం ఒక ప్రత్యేక కుర్చీని పంపించింది. అలాంటి అనేక రూపాల్లో రెండుదేశాల మధ్య బంధాలు బలపడ్డాయని మోదీ గుర్తుచేసుకున్నారు.

అర్జెంటీనాతో ఒప్పందాలు

ట్రినిడాడ్-టొబాగో నుంచి అర్జెంటీనాకు చేరుకున్న మోదీ.. బ్యూనస్‌ఏయిర్స్‌లో జాతీయ స్మారకం వద్ద నివాళులర్పించారు. తర్వాత.. అధ్యక్షుడు జేవియర్ మిలీ ఆయనకు స్వాగతం పలికి ద్వైపాక్షిక చర్చలు జరిపారు. రక్షణ, వ్యవసాయం, గనుల తవ్వకం, ఇంధనం, వాణిజ్యం, పెట్టుబడులపై ఆరు ఒప్పందాలు ఖరారయ్యాయి. 57 ఏళ్ల తర్వాత భారత ప్రధాని అర్జెంటీనాలో పర్యటించడం ఇదే తొలిసారి.

## సిద్ధరామయ్య క్షమాపణలు చెప్పాల్సిందే

మరణించిన ఘటన కలకలం రేపింది. ఈ మరణాలపై స్పందించిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య.. వీటికి కొవిడ్ టీకాలే కారణమై ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. దీనిపై లోతైన దర్యాప్తు జరిపి, వాస్తవాలను నిగ్గు తేల్చాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించడమే కాకుండా, నిపుణులతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేశారు.

నివేదికతో బట్టబయలు

ముఖ్యమంత్రి ఆదేశాలతో రంగంలోకి దిగిన నిపుణుల కమిటీ, హాసన మరణాలపై సమగ్ర దర్యాప్తు జరిపి ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఆ మరణాలకు, కొవిడ్ టీకాలకు ఎలాంటి సంబంధం లేదని కమిటీ తన నివేదికలో స్పష్టంగా తేల్చిచెప్పింది. బాధితులలో జన్యుపరమైన, మానసిక, పర్యావరణ సంబంధిత సమస్యలే గుండెపోటుకు ప్రధాన కారణాలని పేర్కొంది. దీంతో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు నిరాధారమైనవని తేలిపోవడంతో, ప్రతిపక్ష బీజేపీ ఆయనపై విమర్శల దాడిని ఎక్కుపెట్టింది.

మోదీపై అక్కసుతోనే కుట్ర: బీజేపీ

నిపుణుల కమిటీ నివేదిక అనంతరం హుబ్బళ్లిలో మీడియాతో మాట్లాడిన కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, సిద్ధరామయ్యపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో మన శాస్త్రవేత్తలు ఎంతో శ్రమించి ప్రపంచానికే ఆదర్శంగా నిలిచేలా 'మేడిన్ ఇండియా' వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేశారు. దాని ప్రతిష్ఠను దెబ్బతీయడమే కాంగ్రెస్ పనిగా పెట్టుకుంది. ఐసీఎంఆర్, ఎయిమ్స్ వంటి అత్యున్నత సంస్థలు ఎప్పుడో టీకాల భద్రతపై స్పష్టత ఇచ్చాయి. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వ కమిటీ కూడా అదే చెప్పింది. ఇప్పటికైనా సిద్ధరామయ్య తన తప్పును ఒప్పుకుని క్షమాపణ చెబుతారా?" అని నిలదీశారు.

బీజేపీ అధికార ప్రతినిధి అశ్వత్ నారాయణ్ సైతం సీఎం తీరును తప్పుబట్టారు. ఇది కేవలం సిద్ధరామయ్య వ్యాఖ్యలే కావని, ప్రధాని మోదీపై ద్వేషంతో 'మేడిన్ ఇండియా' ఉత్పత్తులను అప్రతిష్టపాలు చేసే కాంగ్రెస్ పార్టీ కుట్రలో భాగమేనని ఆయన ఆరోపించారు. ఒక ముఖ్యమంత్రి తన సొంత ప్రభుత్వ కమిటీ నివేదికతోనే ఇరుకునపడటం సిగ్గుచేటని విమర్శించారు.

## దలైలామా శాంతికి రూపం

ఎంపికపై దలైలామా కీలక ప్రకటన చేశారు. ప్రస్తుతం తనకు 90 ఏళ్లు నిండటంతో 15వ దలైలామా ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని.. దానిని నిర్వహించే అధికారం గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్‌కు మాత్రమే ఉందని తేల్చిచెప్పారు. ఈమేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. 2011 సెప్టెంబర్ 24నే తాను టిబెట్ బౌద్ధ మత పెద్దలు, నాయకులు, ఇతర సంస్థలతో భేటీ నిర్వహించి.. తన వారసుడి ఎంపిక కొనసాగించాలా..?అనే అంశంపై అభిప్రాయాలు కోరినట్లు పేర్కొన్నారు. దీనికి అన్ని వర్గాల నుంచి సానుకూల స్పందనలు వచ్చాయన్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకొనే అధికారం ఎవరికీ లేదని చైనాను ఉద్దేశించి అన్నారు. దీంతో ఈ విషయం చైనాకు ఆగ్రహం తెప్పించింది. తమ ఆమోదముద్ర తప్పనిసరి అని తెల్చిచెప్పింది. మరో వైపు భారత్ మాత్రం లామాకు తమ మద్దతు ప్రకటించింది.

## టీడీపీ డివిజన్ స్థాయి విస్తృత స్థాయి సమావేశం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 6)

నగరంలోని 32 నుంచి 37వ డివిజన్ వరకు టీడీపి నాయకులు, కార్యకర్తలతో ఆదివారం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆదేశానుసారం 9వ క్లస్టర్ ఇంచార్జి పాటిబండ్ల వెంకటేశ్వర్లు, నగర అధ్యక్షులు బండారు మదన్, నగర ప్రధాన కార్యదర్శి బొడ్డపాటి వెంకట్ ఆధ్వర్యంలో క్లస్టర్ పరిధిలోని ఆయా డివిజన్ అధ్యక్షులు, బూత్ ఇన్‌ఛార్జిలకు, కెఎస్ఎస్ సభ్యులకు, మై టీడీపీ యాప్‌ని ఎలా ఇన్‌స్టాల్ చేసుకోవాలి, ఎలా ఉపయోగించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ఐటిడిపి ప్రధాన కార్యదర్శి గోపు వీరాంజనేయులు, కొత్తపట్నం మండల ఐటిడిపి అధ్యక్షులు వాయల మల్లిఖార్జున, ఐటిడిపి నగర ప్రధానకార్యదర్శి గంజేరుపల్లి జగదిష్, తదితరులు పాల్గొన్నారు.

# అఖండ జ్యోతిని వెలిగించిన చీఫ్ విప్ జీవి, ఎంపీ లావు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 6)

తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి కొండపై శాంతి ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అఖండ జ్యోతిని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వెలిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖండ జ్యోతిని పూజించడం వలన ప్రజలకు ఎంతో శుభం జరుగుతుందని తెలిపారు. అఖండ జ్యోతిని 1000 కిలోల ఆవు నెయ్యి, 650 మీటర్ల ఒత్తితో ట్రస్ట్ వారు తయారు చేయడం ప్రాముఖ్యత కలిగి ఉందన్నారు. తమిళనాడులోని అరుణాచలం సమీపంలో తిరువణామలై వద్ద 72 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన అఖండ జ్యోతి మాదిరి గత నాలుగేళ్లగా వినుకొండ కొండపై ఏర్పాటు చేయడం ఎంతో విశేషం అన్నారు. అఖండ జ్యోతిని దర్శించుకునేందుకు భక్తులు వేలాదిగా కొండపైకి తరలిరావడం సంతోషకరమన్నారు. ప్రతి ఏటా తొలి ఏకాదశి పర్వదినం రోజు కొండపై అఖండ జ్యోతి ప్రజ్వలన జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జెడిసిసి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.







# రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు..

### భారత ముఖచిత్రం మారబోతోంది: నితిన్ గడ్కరీ

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 06)



భారత రవాణా రంగంలో అనూహ్య మార్పులు చోటుచేసుకోబోతున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతెలిపారు. ఎలక్ట్రిక్ రాపిడ్ ట్రాన్స్‌పోర్ట్, పట్టణ ప్రాంతాల్లో హైపర్ లూప్ కనెక్టివిటీ, రోప్‌వేస్, కేబుల్ బస్సులు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్‌లో మొబైల్ ఆధారిత డ్రైవింగ్ పరీక్షలు ఉంటాయని, ఫ్లెక్స్ ఫ్యూయల్ ఇంజిన్ తయారీకి 11 ప్రముఖ కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా 25 వేల కిలోమీటర్ల మేర రెండు లైన్ల రోడ్లను నాలుగు లైన్లుగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రముఖ పట్టణాలను కలుపుతూ ఎలక్ట్రిక్ ట్రాన్స్‌పోర్ట్ నెట్ వర్క్ ఏర్పాటు, రోజుకు 100 కి.మీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం వంటి అంశాలు కేంద్రం అజెండాలో ఉన్నట్లు తెలిపారు. రవాణా రంగంలో సరికొత్త ఆవిష్కరణల దిశగా అడుగులు వేస్తున్నామని.. దీని ఫలితంగా విప్లవాత్మక మార్పులు చోటు చేసుకోబోతున్నాయని గడ్కరీ వెల్లడించారు. "ఇప్పటికే కొన్ని చోట్ల రోప్‌వే, కేబుల్ కార్ల కోసం ప్రత్యేక నిర్మాణాలు చేపట్టాం. రోడ్డు మార్గాలకు అనుకూలంగాలేని కేదార్‌నాథ్ లాంటి ప్రదేశాల్లో ఫ్యునిక్యులార్ రైల్వే మార్గాలను ఏర్పాటు చేస్తున్నాం. దేశ వ్యాప్తంగా 360 చోట్ల ఈ తరహా ప్రాజెక్టులు చేపడుతున్నాం. 60 చోట్ల ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయి. ఒక్కో ప్రాజెక్టుకు రూ.200 నుంచి రూ.5000 వేల కోట్ల వరకు ఖర్చవుతుంది. ఇవన్నీ పూర్తయితే.. రవాణా రంగంలో భారత ముఖచిత్రమే మారిపోతుంది. రోడ్డు మార్గాలను అభివృద్ధి చేయడం వల్ల కేవలం భారత ఆర్థిక వ్యవస్థకు ఊతం లభించడమే కాదు..ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడానికి, ఉద్యోగాల కల్పనలోనూ సాయపడుతుంది" అని గడ్కరీ వెల్లడించారు. భారత్‌లోని జాతీయ రహదారులు నాణ్యత పరంగా ఏడాదిలోగా అమెరికా రహదారులతో పోటీపడతాయని గడ్కరీ ధీమా వ్యక్తం చేశారు. మెట్రోపాలిటన్ నగరాల్లో కేబుల్ ఆధారిత బస్సు సేవలు, ఎలక్ట్రిక్ రాపిడ్ ట్రాన్స్‌పోర్టు సేవలు అనుభవించేందుకు ఇంకా ఎంతో సమయం లేదన్నారు. పైలట్ ప్రాజెక్టుల కింద దిల్లీ, బెంగళూరు నగరాల్లో ఇప్పటికే మెట్రినో పాడ్ టాక్సిస్, హైపర్‌లూప్ సిస్టమ్స్‌ను త్వరలోనే చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుల్లో పెట్టుబడిదారులకు సాంకేతికత తోడవుతోందని, దీంతో ఓ విప్లవం మొదలుకాబోతోందని చెప్పారు. మరోవైపు టాటా, టయోటా, హ్యుందాయ్, మహీంద్రా లాంటి ప్రముఖ వాహన తయారీ సంస్థలు ఫ్లెక్స్ ఫ్యూయల్ ఇంజిన్ల తయారీకి ముందుకు వచ్చినట్టు గడ్కరీ వివరించారు. ఇది కార్యరూపం దాల్చితే.. ఒకే ఇంధనం కాకుండా పలు ఇంధనాలతో వాహనం నడిపేందుకు వీలవుతుందని చెప్పారు. ఫలితంగా శిలాజ ఇంధనాల దిగుమతి తగ్గుతుందన్నారు. ప్రధానంగా ఇథనాల్, మిథనాల్ లేదా జీవ ఇంధనాల మిశ్రమంతో వాహనాలు నడిచేలా ఇంజిన్లు తయారు చేయబోతున్నట్లు చెప్పారు.

2013-2014 సమయంలో దేశ వ్యాప్తంగా 91,287 కి.మీ జాతీయ రహదారులుంటే... ప్రస్తుతం 1,46,204 కి.మీ విస్తరించి ఉన్నాయని గడ్కరీ పేర్కొన్నారు. గతంతో పోల్చుకుంటే 60శాతం మేర నూతన జాతీయరహదారుల నిర్మాణం జరిగిందన్నారు. అంతేకాకుండా హైస్పీడ్ కారిడార్‌లు 2014 నాటికి 93కి.మీ ఉంటే ప్రస్తుతం 2,474 కి.మీ ఉన్నాయని గుర్తు చేశారు. ఎలక్ట్రిక్ రాపిడ్ ట్రాన్స్‌పోర్టు గురించి మాట్లాడుతూ..పైలట్ ప్రాజెక్టు కింద నాగ్‌పుర్‌లో 135 సీట్లతో విద్యుత్ బస్సు ఏర్పాటు చేసేందుకు టెండర్లు పిలిచామన్నారు. అధునాతన సదుపాయాలతో గంటకు 120 కి.మీ నుంచి 125 కి.మీ వేగంతో నడిచేలా రూపొందిస్తున్నట్లు చెప్పారు. డీజిల్ బస్సులతో పోల్చుకుంటే కనీసం 30 శాతం తక్కువ ఖర్చయ్యేలా దీనిని రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టు విజయవంతమైతే.. దేశవ్యాప్తంగా కీలక మార్గాల్లో వీటిని అందుబాటులోకి తెస్తామని గడ్కరీ తెలిపారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 07.07.25
సోమవారం



## మానవత్వం చాటుకున్న ఎస్ఐ సైదుబాబు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 6)

మార్కాపురం పట్టణంలోని స్టేట్ బ్యాంక్ వద్ద పెట్రోల్ బంక్ సమీపం ప్రధాన రోడ్డు వద్ద ఓ రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఒక యువకుడికి తీవ్ర గాయాలు కావడంతో సమాచారం అందుకున్న పట్టణ ఎస్ఐ సైదుబాబు వెంటనే స్పందించి (తరువాయి 4లో...)

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# రాంబాబా మజాకా...!!





**రాంబాబు అకౌంట్‌లోకి రూ.18 లక్షలు**
**ప్రభుత్వ సొమ్ము స్వాహా అయినా పట్టించుకోని జిల్లా యంత్రాంగం**
**పుల్లలచెరువు మేజర్ పంచాయతీలో సంచలనం**
**సర్పంచ్‌కు తెలియకుండానే భారీ నిధుల వినియోగం**



Successfully Paid ePOs

Select Year
2024-2025

Purpose :
Gp Swpc Repaire

Amount : ₹ 1,95,988

Paid To :
ASHA RAMBABU

Bank Account No. :
*******4943

IFSC Code :
NA

Voucher No./Date :
XVFC/2024-25/P/14
[ 25/Dec/2024 ]

Signed by Sachiv :
Sreenivasulu Yelika [4 mons 2 days ago]

Signed by Sarpanch :
Badipati Obulesh [4 mons 2 days ago]

Acknowledgement Received on :
4 mons 2 days ago

Payment Received on :
4 mons 1 day ago

e-Payment Order Created (4 mons 2 days ago)
Payment Proposed by (Sachiv) DSC (4 mons 2 days ago)
Signed by (Sarpanch) DSC (4 mons 2 days ago)
PFMS Process (4 mons 1 day ago)
Bank Payment (3 mons 26 days ago)

View Work

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జులై 6)

పుల్లలచెరువు మేజర్ గ్రామపంచాయతీలో గత ఏడాది నందు పంచాయతీ నిధుల దుర్వినియోగం ఘటన కలకలం రేపుతోంది. సుమారు రూ.18 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులు పూర్తిగా పత్రాలపై మాత్రమే ఖర్చుయినట్లు బయటపడింది. నిజంగా గ్రామంలో ఏ పని జరగకపోయినా, మంజూరైన నిధులు అకౌంట్‌కు సంబంధం లేని వ్యక్తి అయిన ఆశా రాంబాబు అనే వ్యక్తి ఖాతాలోకి వెళ్లడం అనుమానాలకు తావిస్తోంది.

**ఎవరు ఈ ఆశా రాంబాబు?**

ఈయన స్థానిక కాంట్రాక్టర్ కాదు, సర్పంచ్ కాదు, అధికారికంగా పంచాయతీలో ఏ హోదాలోనూ లేని వ్యక్తి. అయినప్పటికీ పంచాయతీ నిధులు నేరుగా ఈయన ఖాతాలోకి చెల్లించబడటం భద్రతా ప్రక్రియల్ని ప్రశ్నార్థకం చేస్తోంది. ఇది ఎలాంటిదంటే ముద్రలేని చెక్కును ఎవరికైనా ఇచ్చినట్లే అన్నట్లు ఉంది.

**పని లేదు - బిల్లు ఉంది**

మొత్తం రూ.18 లక్షల రూపాయలకు సంబంధించి గ్రామంలో ఒక పనికి కూడా రికార్డులు లేవు. ట్రాన్స్‌ఫర్ అయిన పనులు, టెండర్ల ప్రక్రియ, ఎస్టిమేట్‌లు, ఎంబి బుక్స్, ఫోటోలు ఇలా ఏది వెతికినా ఏదీ దొరకడం లేదు. అందులోనూ రూ.16 లక్షల రూపాయల నిధులను సర్పంచ్‌కి తెలియకుండానే విడుదల చేయడం, పంచాయతీ కార్యదర్శి అధికార దుర్వినియోగానికి నిదర్శనంగా కనిపిస్తోంది.

**పేర్లు తప్ప పనులేమీ లేవు**

2023 నవంబర్, డిసెంబర్, 2024 జనవరి నెలల్లో త్రాగునీటి బోర్లు మరమ్మత్తులు, సిపిడబ్ల్యు స్కీమ్ పనుల పేరుతో పెద్ద మొత్తంలో బిల్లులు తయారు చేసి నిధులను డ్రా చేశారు. కానీ గ్రామస్థులు చెబుతున్న ప్రకారం పనులు చేపట్టిన చరిత్రే లేదు.

**ప్రజల్లో పెరిగిన ఆగ్రహం**

గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేసిన అనంతరం ఈ వ్యవహారంపై జిల్లా స్థాయి పరిశీలన ప్రారంభమైంది. దస్తావేజులలో పని ఉన్నట్లు చూపించి బిల్లులు డ్రా చేసి నిధులు మింగినట్లు స్పష్టమవుతోంది. అయితే రెండేళ్ళు గడుస్తున్నా ఇప్పటివరకు సంబంధిత కార్యదర్శి పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం స్థానిక ప్రజలను కోపంగా మార్చింది. ఉన్నతాధికారులు సైతం ఆమ్యామ్యాలు తీసుకుని కార్యదర్శి పైన ఎలాంటి చర్యలకు ఉపక్రమించలేదు.. సరే చర్యలు లేకపోయినా ఫర్వాలేదు కాని ప్రభుత్వ సొమ్ము రూ.18 లక్షలు అప్పనంగా తన ఖాతాలో వేసుకున్న వ్యక్తి ఎవరూ, ఎందుకు వేశారో అనే కనీస విచారణ కూడా చేపట్టలేదంటే అధికారుల జేబులు ఫుల్లుగా నిండినట్లు ప్రచారం సాగుతోంది...

**ఆధారాలు ఏమిటి?**

అకౌంట్‌కి వెళ్లిన నగదు వివరాలు (బ్యాంక్ స్టేట్మెంట్ ఆధారాలు)
పని జరిగినట్టు చూపిన ఫేక్ బిల్లులు
చెక్కు డ్రాయింగ్స్
ఏ పనీ ప్రారంభించని స్థలాలు
పంచాయతీ రికార్డులలో గల ఖాళీలు
విచారణ కోరుతున్న ప్రజలు

పుల్లలచెరువు మండల ప్రజలు సమగ్ర విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్, ప్రాజెక్ట్ డైరెక్టర్, పంచాయతీరాజ్ ఉన్నతాధికారులను ఆత్మీయంగా కోరుతున్నారు. సంబంధిత కార్యదర్శి పై కఠిన చర్యలు తీసుకొని, నిధుల రికవరీ, బాధ్యుల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**ప్రభుత్వ స్పందన ఏది..?**

ఈ వ్యవహారం పై త్వరలో విచారణ జరుగుతుందని అధికారులు తెలిపినా, నిధుల పునరుద్ధరణ, బాధ్యుల శిక్ష విధానం ఎలా జరుగుతుందన్నది ఆసక్తికరంగా మారింది. ప్రజల నిధులు ప్రజల కోసం వినియోగం కావాలి. అధికారుల తీరు ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారకూడదు....!!

## పెంపుడు కుక్కల యజమానులకు జూనోటిక్ వ్యాధులపై అవగాహన







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 6)

ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా ఆదివారం సంతపేటలోని బహుళార్ధ పశు వైద్యశాల నందు ఉచిత యాంటీ రేబిస్ టీకాలు, పెంపుడు కుక్కల యజమానులకు జూనోటిక్ వ్యాధుల పై అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా బహుళార్ధపశువైద్యశాల ఉపసంచాలకులు డాక్టర్ ఎన్ జగత్ శ్రీనివాస్ వ్యవహరించి జూనోటిక్ వ్యాధులైన రేబిస్, బ్రూసేల్లోసిస్, యాంత్రాక్స్, బర్డ్ ఫ్లూ, మెదడువాపు వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. విశిష్ట అతిథులుగా ఒంగోలు కార్పొరేషన్ మేయర్ గంగాడ సుజాత, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి రవి, డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వర్లు, యూనియన్ బ్యాంక్ రీజనల్, డిప్యూటీ జీఎం రవికుమార్, ఆచార్య ఎన్జీరంగా ఫౌండేషన్ మెంబర్లు, డిడిఆర్ఏడిఎల్ డాక్టర్ షనీల, బహుళార్ధ పశువైద్యశాల ఏడి డాక్టర్ సురేంద్ర ప్రసాద్, (తరువాయి 4లో...)

## వైసీపీ 5 ఏళ్ల పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం

**మేం ఏడాదిలోనే చేశాం**
**ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నాం**
**అధికారంలోకి రాగానే పింఛన్ రూ.4 వేలకు పెంచాం**
**ఫించన్ రూ.వెయ్యి పెంచడానికి జగన్ కి 5 ఏళ్ళు పట్టింది**
**మెగా డీఎస్సీతో 13 వేల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేసాం**
**పి4తో రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం**
**సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి స్వామి**



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జులై 6)

వైసీపీ 5 ఏళ్ల పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం మేం కూటమి ఏడాది పాలనలోనే చేశామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. (తరువాయి 4లో...)

## చీరాలలో నిలిచిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్

**కుక్కను ఢీ కొట్టడంతో 20 నిమిషాల ఆలస్యం**
**కుక్క రక్త మాంసాలు ఇరుక్కుని దెబ్బతిన్న బ్రేక్ సిస్టం**
**గతంలో గేదెలను ఢీకొట్టిన ఘటనలు**



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జులై 6)

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన వందే భారత్ ఎక్స్ ప్రెస్ మరోసారి చర్చనీయాంశమైంది. విజయవాడ నుండి చెన్నై వెళ్తున్న అత్యాధునిక వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఆదివారం సాయంత్రం చీరాల పట్టణంలో అర్థంతరంగా నిలిచిపోయింది. చీరాల మున్సిపల్ ఆఫీసుకు సమీపంలో ఫైర్ స్టేషన్ వద్ద వీధి కుక్కను ఢీకొట్టడంతో వందే భారత్ ఎక్స్ ప్రెస్ సాంకేతిక లోపం కారణంగా అకస్మాత్తుగా ఆగింది. ప్రమాదవశాత్తు కుక్క రక్త మాంసాలు ట్రైన్ బ్రేక్ వ్యవస్థలో ఇరుక్కోవడంతో సుమారు 20 నిమిషాల పాటు నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో రైల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు గందరగోళానికి లోనయ్యారు. విజయవాడలో ప్రారంభమైన (తరువాయి 4లో...)

## 10న రాష్ట్ర వ్యాప్తంగా 'మెగా పీటీఎం 2.0' కార్యక్రమం

**జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలలో 'మెగా పీటీఎం 2.0' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి**
**జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి**



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జులై 6)

ఈ నెల 10 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 'మెగా పీటీఎం 2.0' కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, ఆ మేరకు జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలలో 'మెగా పీటీఎం 2.0' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పేరెంట్-టీచర్ మీటింగ్ ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జులై 10వ తేదీన జరిగే మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాల ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదని కలెక్టర్ అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయా మండలాల్లో డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారులు, ఎంఈఓలు ఎంపిడిఓలు, తహశీల్దార్లు, ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులతో స్వయంగా ఆహ్వాన పత్రికలను తయారు చేయించి కార్యక్రమానికి మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను, ఇతర ప్రజా (తరువాయి 4లో...)

# వైసీపీ 5 ఏళ్ల పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం

ఆదివారం టంగుటూరు మండలం మర్లపాడులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి డాక్టర్ స్వామి ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నామని తెలిపారు. ఫింఛన్ రూ.వెయ్యి పెంచడానికి జగన్‌కి 5 ఏళ్లు పడితే, చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో పింఛన్ రూ.4 వేలకు పెంచారన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇచ్చాం. మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబోతున్నాం. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ అందజేస్తామని తెలిపారు. మెగా డీఎస్సీతో 13 వేల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేసాం, కానీ జగన్ గత 5 ఏళ్ల పాలనలో కనీసం ఒక్క టీచర్ పోస్ట్ భర్తీ చేసిన పాపాన పోలేదు. చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్ తో పేదల ఆకలి తీర్చితే జగన్ అన్న క్యాంటీన్ రద్దు చేసి పేదల కడుపు కొట్టారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లు ప్రారంభించి పేదల ఆకలి తీర్చుతున్నారని పేర్కొన్నారు. పి4తో రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని మంత్రి స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# పెంపుడు కుక్కల యజమానులకు జూనోటిక్ వ్యాధులపై అవగాహన




డాక్టర్లు వెంకట్రావు, విజయ్ కుమార్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. జునోసిస్ డే సందర్భంగా సెయింట్ జేవియర్స్ స్కూల్ నందు 9వ తరగతి విద్యార్థులకు పోటీ పరీక్ష నిర్వహించి ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్ధ, పంచమ బహుమతులు అందించారు. ఆచార్య ఎన్జీ రంగా ఫౌండేషన్ వారు 30 కుర్చీలు బహుమతిగా పశు వైద్యశాలకు ఇచ్చారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవ కరపత్రం, పెంపుడు కుక్కలకు ట్రీట్మెంట్ ఫైల్స్ ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. తొలుత డాగ్ స్క్వాడ్ వందనాన్ని ఎమ్మెల్యే స్వీకరించి ఉచిత రేబిస్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 320 పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేశారు. ఈ కార్యక్రమం జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి రవి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.



## ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జులై 6)

తెలుగు వారి తొలి మొదటి పండుగ తొలి ఏకాదశి పండుగ సందర్భంగా ఆదివారం కామేపల్లిలోని పోలేరమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. తొలి తెలుగు పండుగ కావటంతో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ప్రధానార్చకులు శ్రీనివాస శర్మ మాట్లాడుతూ తొలి తెలుగు పండుగ రోజు అమ్మవారిని దర్శించుకుంటే సకల భోగభాగ్యాలు సమకూరుతాయని తెలిపారు. వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో బైరాగి చౌదరి తగిన ఏర్పాట్లు చేశారు.

## 10న రాష్ట్ర వ్యాప్తంగా 'మెగా పీటీఎం 2.0' కార్యక్రమం

ప్రతినిధులను, పూర్వ విద్యార్థులను ఆహ్వానించాలన్నారు. సంబంధిత పాఠశాల, కళాశాలల్లో ప్రతిభ సాధించిన వారు, షైనింగ్ స్టార్ అవార్డులు తీసుకున్న వారు అలాంటి వారందరిని ప్రత్యేకంగా ఆహ్వానించాలన్నారు. అదే విధంగా పాఠశాలలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా సమావేశానికి హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు విద్యార్థికి సంబంధించిన సమగ్ర పురోగతి కార్డులను అందించాలన్నారు. సమావేశంలో పాఠశాల విద్యాపరమైన పనితీరు, కార్యాచరణ ప్రణాళికల గురించి చర్చించాలన్నారు. పాఠశాల అభివృద్ధికి సంబంధించి తల్లిదండ్రుల సలహాలు, సూచనలు కూడా తీసుకోవాలన్నారు. మానసిక ఆరోగ్యం, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సందేశాలు ఇవ్వాలన్నారు.

# చీరాలలో నిలిచిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్

వందే భారత్ ఎక్స్ ప్రెస్ తదుపరి ఒంగోలు స్టేషన్ లో ఆగవలసి ఉండగా అనూహ్య ఘటనతో చీరాలలో ఆగిపోవడంతో ఏం జరిగిందో అర్థం కాక కొంత ఆందోళన చెందారు. అయితే సమాచారం అందుకున్న రైల్వే సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని బ్రేకింగ్ సిస్టంలో ఇరుక్కున్న కుక్క రక్త మాంసాలను తొలగించారు. అయితే బ్రేక్ సిస్టం పాక్షికంగా దెబ్బ తినడంతో వాటి మరమ్మత్తులు చెన్నైలోని రైల్వే టెక్నికల్ సిబ్బంది మాత్రమే చేయగలిగిన సామర్థ్యం కలిగి ఉండటంతో చీరాల రైల్వే టెక్నికల్ సిబ్బంది చెన్నైలోని టెక్నికల్ టీం ను వీడియో కాల్ ద్వారా సంప్రదించి బ్రేక్ సిస్టంలో మరమ్మత్తులు చేశారు. అయితే రైల్వే సిబ్బంది సకాలంలో స్పందించడంతో ఎలాంటి అవాంఛనీయ పరిణామాలు తలెత్తలేదు. ఈ అనూష ఘటనతో కంగు తిన్న ప్రయాణికులు రైల్వే శాఖ నిర్వాకంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇలాంటి సంఘటనలు రైల్వే శాఖ నిర్లక్ష్యాన్ని సూచిస్తాయని గతంలో కూడా అదే ప్రాంతంలో గేదె ను ఢీ కొట్టినప్పుడు కూడా ఇదే పరిస్థితి నెలకొన్నదని గుర్తు చేసుకున్నారు. వందే భారత్ ఎక్స్ ప్రెస్ నిర్వహణ విషయంలో భారత రైల్వే అనేక విమర్శలను ఎదుర్కొంటూనే ఉంది.



## మానవత్వం చాటుకున్న ఎస్ఐ సైదుబాబు



తన వాహనంలో ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం ఆ యువకుడికి ప్రాణాపాయం లేదని డాక్టర్లు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు ఎస్ఐ సైదుబాబుకు అభినందనలు తెలిపారు.



# మహానేత జయంతిని వాడవాడలా జరపండి

### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పిలుపు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 6)

స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి సంక్షేమ రథసారథి, పేదల పాలిట దైవం, మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతిని ఈ నెల 8వ తేదీన కందుకూరు నియోజకవర్గంలో వాడవాడలా ఘనంగా నిర్వహించాలని వైయస్సార్ పార్టీ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్ఆర్ జయంతి సందర్భంగా గ్రామాల్లో, పట్టణాల్లో, మండల కేంద్రాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి దివంగత నేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి స్వర్ణ యుగ పరిపాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, పేద వర్గ ప్రజలు, మహిళలు సాధించిన అభివృద్ధి, సంక్షేమాన్ని గుర్తు చేసుకొని ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించాలన్నారు. పేద ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన విద్య, వైద్యం అందాలని తను ముఖ్యమంత్రిగా పరిపాలన చేసిన కాలంలో ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్ లాంటి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని అన్నారు. ఆయన జయంతి సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, జగనన్న అభిమానులు అందరూ పాల్గొని వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి దివ్యాంగులకు, పేదలకు, ఆసుపత్రులలో ఉన్న రోగులకు పాలు పండ్లు పంపిణీ లాంటి కార్యక్రమాలు కూడా చేయాలని తెలిపారు. దివంగత మహానేత రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను అమలు చేస్తున్న తనయుడు జగనన్నకు పార్టీ శ్రేణులు అండగా నిలబడాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 6)



శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ప్రతినెల మొదటి ఆదివారం ప్రత్యేకంగా వాకింగ్ చేసే వారి ఆరోగ్య సంరక్షణ కోసం నిర్వహించే ఉచిత వైద్య శిబిరం మామిడిపాలెం చెరువు సమ్మర్ స్టోరేజ్ 1 మీద నిర్వహించామని శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ ఎముకలు, కీళ్ల, శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ తెలియజేశారు. ఉదయం నిద్ర లేచిన దగ్గర నుండి మరల రాత్రి పడుకునే వరకు ప్రతిరోజు 10 వేల అడుగులు నడిస్తే బిపి, షుగర్, థైరాయిడ్ వంటి దీర్ఘకాలిక సమస్యలు రాకుండా ఉంటాయని తెలియజేశారు.

అలాగే శరీరానికి రక్త ప్రసరణ బాగా జరిగి ఎముకలు దృఢంగా ఉంటాయని ,మానసిక సమస్యలు రాకుండా ఉంటాయని తెలియజేశారు. ప్రముఖ ప్రసూతి, స్త్రీ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ చాపల శాంత కుమారి మాట్లాడుతూ ప్రతి రోజు నడక వలన శరీరంలో హార్మోన్ సమతుల్యత ఏర్పడుతుందని, స్త్రీలు మానసికంగా దృఢంగా ఉంటారని తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 150 మందికి ఉచితంగా బిపి, షుగర్, హెచ్‌బి, ఎముకల పటుత్వ సాంద్రత పరీక్షలు నిర్వహించి ఉచితంగా వైద్య సలహాలు అందించారు. అలాగే శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ప్రతినెల మొదటి గురువారం అన్ని మల్టీ స్పెషాలిటీ వైద్య విభాగాలకు ఉచిత ఓపి, షుగర్, థైరాయిడ్, హెచ్‌బి, ఈసీజీ, ఎముకల పట్టుత్వ సాంద్రత పరీక్ష, పాదాల నరాల స్పర్శ పరీక్ష, గర్భిణి స్త్రీలకు ఉచిత స్కానింగ్, పల్స్ ఆక్సి మీటర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించబడుతుందని ప్రకాశం జిల్లా ప్రజలు ఈ వైద్య సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు. వైద్య శిబిరంలో ప్రముఖ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సానల ధీరజ్ బాబు, డాక్టర్ షేక్ లాల్, జనరల్ మేనేజర్ బైరెడ్డి ప్రవీణ్ కుమార్, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ గోపి, అనిల్, రజనీకాంత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




# ముస్లింల అభివృద్ధి, సంక్షేమం టిడిపి తోనే సాధ్యం

### ముస్లింల పై కపట ప్రేమ చూపిస్తున్నా అసదుద్దీన్ ఓవైసీ
### చంద్రబాబు నాయుడు పై అసదుద్దీన్ ఓవైసీ వ్యాఖ్యలు అర్థరహితం
### టిడిపి జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 6)

రాష్ట్రంలో ముస్లింల సంక్షేమం, అభివృద్ధి టిడిపి ప్రభుత్వంతో సాధ్యం అవుతుందని ప్రకాశంజిల్లా టీడీపీ ముస్లిం మైనారిటీసెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ పేర్కొన్నారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ కర్నూల్‌లో జరిగిన ముస్లిం పర్సనల్ లా బోర్డ్ సభను "వైసీపీ – ఓవైసీ"ల రాజకీయ సభగా మార్చేశారు. అసదుద్దీన్ ఓవైసీకి నిజంగా ముస్లింల పై ప్రేమ, చిత్తశుద్ధి ఉంటే జగన్ హయాంలో ముస్లింలకు అన్యాయం జరిగినప్పుడు ఏమైపోయారు? నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకున్నప్పుడు ఎందుకు మాట్లాడలేదు?. నరసరావుపేట లో మసీద్ మూతవల్లి ఇబ్రహీంను హత్య చేసినప్పుడు కనీసం వారి కుటుంబంను పరామర్శించలేని ఓవైసీ..జగన్ మోహన్ రెడ్డి గారి ఐదేళ్ల పాలనలో ముస్లింలకు తీవ్ర అన్యాయం జరిగింది అప్పుడు మాట్లాడని ఓవైసీ గారు ఈరోజు చంద్రబాబు నాయుడు గారి పై కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయటం సిగ్గుచేటు అని ఈ సందర్భంగా అన్నారు, అయినా కర్నూలు సభలో వక్ఫ్ కు సంబంధించిన అంశాల మీద మాట్లాడకుండా రాజకీయ అంశాలు ఎందుకు మాట్లాడారు? భారతదేశా ముస్లిం సమాజం ఓవైసీ మాటలను నమ్మే పరిస్థితిలో లేరు ఎందుకంటే ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగినప్పుడు ముస్లిం ఓటు బ్యాంకు ను చీల్చింది నిజం కాదా? ఎంఐఎం పార్టీ అధినేతగా ఒక ఎంపీగా మీరు ముస్లిం సమాజానికి ఏమి చేశారో చెప్పాలని రసూల్ మహమ్మద్ సూటిగా ప్రశ్నించారు? టిడిపి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందని, ఆంధ్రప్రదేశ్లో ముస్లింల సంక్షేమం అభివృద్ధి కి చంద్రబాబు నాయుడుగారు, కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ చంద్రబాబు నాయుడు గారి పై విమర్శలను తాను ఖండిస్తున్నను అని ఈ సందర్భంగా చెప్పారు ఇకనైనా కూటమి ప్రభుత్వం పైన విమర్శలు మానేసి తెలంగాణలో ముస్లిం ల సమస్యలపై దృష్టి పెడితే బాగుంటుందని రసూల్ మహమ్మద్ హితవు పలికారు.

# పేద ప్రజల సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

### మాజీ మండల టిడిపి కన్వీనర్ శ్రీనివాసరెడ్డి

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జులై 6)

పేద ప్రజల సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని టిడిపి మండల పార్టీ మాజీ కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని కలనూతల, గుండంచర్ల, సుంకేసుల గ్రామాల్లో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. గుండంచర్లలో ప్రజలనుద్దేశించి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలనలోనే ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరిగిందన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో రాష్ట్రం దివాలా తీసి అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే సంక్షేమ, అభివృద్ధితో రాష్ట్రాన్ని ప్రగతి పథంలోకి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకెళ్తున్నారన్నారు. టిడిపి మండల మాజీ కన్వీనర్ గొట్టం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే ప్రజల సంక్షేమం తో సుపరిపాలన సాగుతుందన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఉన్న ప్రతి ఆడబిడ్డకు పథకం వర్తింపజేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజా రంజక పాలన సాగిస్తురన్నారు అన్నారు. ఆగస్టు 15వ తేదీన ఉచిత బస్సు సౌకర్యాన్ని మహిళలకు కల్పించను న్నారు.ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. టిడిపి జిల్లా నాయకులు గుమ్మ గంగరాజు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలోనే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుందన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 33% రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత టిడిపి పార్టీకే దక్కిందన్నారు. వైకాపా ప్రభుత్వంలో బీసీలకు ఎటువంటి ప్రయోజనం చేకూర్చలేదన్నారు.టిడిపి మాజీ ఎంపీపీ చంద్రగుంట నాగేశ్వరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ప్రజల ఆదరాభిమానాలు చూరగొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెన్నా వెంకటరెడ్డి, తిరుమలరెడ్డి వెంకటరెడ్డి, చింతగుంట్ల సుబ్బరామిరెడ్డి, నక్క శ్రీనివాసులు, తోకల ఎల్లయ్య, పాముల పాలరాజు, నందిరెడ్డి చంద్రశేఖరరెడ్డి, ఆనెకాళ్ల శ్రీనివాసరెడ్డి, ఇండ్ల వెంకటరెడ్డి, దద్దనాల రంగారెడ్డి, చెన్నారెడ్డి, వెంకటేశ్వర్లు, సిరివెళ్ల కాశీరావు, మస్తాన్, రోశయ్య, బాల వెంకటేశ్వర్లు, భూతపాటి సామెల్, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# గండికోట పద్మావతి పదవి విరమణ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆకుపాటి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 6)

పామూరు పట్టణంలోని అనిల్ గార్డెన్స్ నందు ఆదివారం గండికోట వెంకట పద్మావతి ఉద్యోగ విరమణ సందర్భంగా అభినంధన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ మాట్లాడుతూ 39 సంవత్సరాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో విశిష్ట సేవలు అందించి ఉద్యోగ విరమణ చెందడం బాధాకరమన్నారు. అనంతరం ఆమెకు శాలువా కప్పి, జ్ఞాపికను అందజేశారు. శేష జీవితం సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గద్దె ఏడుకొండలు, నీరుకట్టు రసూల్, గద్దె సుధాకర్, ఇండ్ల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గా వెలిచర్ల ధనకోటి



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 6)

వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా కందుకూరుకు చెందిన వెలిచర్ల ధనకోటి ని నియమిస్తూ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉత్తర్వులు ఇచ్చారు. ఈ సందర్భంగా ధనకోటి మాట్లాడుతూ తన పై ఎంతో నమ్మకంతో తనకు ఈ కీలక బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ తన పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. గ్రామ స్థాయిలో పార్టీకి మరింత బలం చేకూర్చేందుకు తన సేవలను రెట్టింపు చేస్తానని పార్టీ నేతలకు, కార్యకర్తలకు తెలియజేశారు.

# పురవీధుల్లో ఘనంగా పీర్ల ఊరేగింపు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 6)

పీర్ల పండగ పెద్ద షరిగేత్ సందర్భంగా పట్టణ పురవీధుల్లో ఆదివారం సాయంత్రం ఘనంగా పీర్ల ఊరేగింపు నిర్వహించారు. స్థానిక పడమటిపాలెం చావడి వద్ద నుండి మేళ తాళాలు, డప్పు వాయిద్యాలతో, సందడి వాతావరణంలో పడమటిపాలెం చావడి నుండి విశ్వనాథపురం పురవీధుల్లో ఊరేగింపు సాగింది. విశ్వనాథపురంలోని రిటైర్డ్ కోపరేటివ్ బ్యాంక్ మేనేజర్ ముల్లా నాయిబ్ రసూల్, ముల్లా ఫాతిమానిసా ఇంటి వద్ద వారి కుటుంబ సభ్యులు పీర్ల సేరాకు నీళ్లు పోసి, ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ముల్లా జిలాని, ముల్లా బడే, వెలుగోలు శ్రీను, ముల్లా ఖయ్యూం, షేక్ సంధాని, కోగర వెంకట్రావు, షేక్ షఫీ, మాజీ వార్డు సభ్యులు రోళ్ళ శ్రీను, వెలుగోలు వెంకటేశ్వర్లు, వీరిశెట్టి సురేష, మాజీ వార్డు సభ్యులు యర్రం రాజశేఖర్‌రెడ్డి, మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 6)**

జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతిని ఒంగోలులో ఆదివారం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి గారి ఆధ్వర్యంలో ఎన్ ఎస్ కల్యాణ్ చక్రవర్తి వికసిత భారత్ ఫౌండేషన్ ఆఫీస్ లో నిర్వహించిన వేడుకల్లో బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి కల్యాణ్ చక్రవర్తి గారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. "ఏక్ దేశ్ మే దో విధాన్ - ఏక్ దేశ్ మే దో నిశాన్ ఏక్ దేశ్ మే దో ప్రధాన్ నహీ చలేంగే నహీ చలేంగే" అంటూ కాశ్మీర్ కోసం పోరాడిన గొప్ప మహనీయులు అని, అందరిని ఏకతాటిపై తీసుకురావడానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. అనంతరం వెంకటేశ్వర కాలనీలో మొక్కలు నాటారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిలో ఉందని ఎన్డీయే కూటమి నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాంబాబు, బీజేపీ జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు, జనసేన నాయకులు పిల్లి రాజేశ్, బీజేపీ ఒంగోలు మండలం అధ్యక్షులు వంశీకృష్ణ, బీజేపీ, తెలుగుదేశం, జనసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పొదిలిలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి ఘనంగా నిర్వహణ





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 6)**

పొదిలి బీజేపీ కార్యాలయంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు, కార్యకర్తలు, విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ దేశానికి చేసిన సేవలు అమోఘం. ప్రత్యేకంగా కాశ్మీర్ అంశంలో ఆయన తీసుకున్న ధైర్యవంతమైన నిర్ణయాలు దేశ భక్తులకు స్ఫూర్తిదాయకం. ఆయన జీవిత మార్గం ఈ తరం యువతకు మార్గదర్శకంగా నిలవాలి అని పేర్కొన్నారు. అలాగే, శ్యామ్ ప్రసాద్ జీవితం, సిద్ధాంతాలు, ఆయన స్థాపించిన జనసంఘ్ ఆధారంగా భారతీయ జనతా పార్టీ ఏర్పడిన దిశగా కీలకమైన చరిత్రను గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ కో కన్వీనర్ ఎస్డీ ఖాదర్‌భాషా, మండల అధ్యక్షుడు దోర్నాల రమణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు యుద్ధం మహేష్, ఇతర నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నగరంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 6)**

ఒంగోలు నగరంలోని 47, 48 డివిజన్లలో ఆదివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ఏడాది సుపరిపాలన గురించి ప్రజలకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ తమకు అంటుతున్నాయని ప్రజలు సంతోషంగా ఎమ్మెల్యేకు చెప్పారు. మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ ప్రజలను అడిగారు. కొంతమంది తమకు రేషన్ కార్డులు లేవని, పింఛన్లు రాలేదని, ఇళ్ల స్థలాలు లేవని చెప్పారు. సంబంధిత అధికారులను పిలిచి వివరాలు తీసుకొని అవి వెంటనే వచ్చేలా చూడాలని జనార్ధన్‌రావు ఆదేశించారు. చంద్రయ్య నగర్‌లోని వినాయకుని గుడిలో దామచర్ల జనార్ధన్ రావు ప్రత్యేక పూజలు చేశారు. 47, 48 డివిజనల్లోని మహిళలు దామచర్ల జనార్ధన్ రావు తమ ఇంటికి వస్తున్నారని తెలుసుకొని హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంకు చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, టీడీపీ ఒంగోలు నగర అధ్యక్షుడు బండారు మదన్, ప్రధాన కార్యదర్శి బొద్దపాటి వెంకట్, టీడీపీ నాయకుడు కొఠారి నాగేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు, కొండలు, ఇంచార్జిలు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.









# రామచంద్ర యాదవ్‌కు అభినందనలు

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 6)**

కరేడు గ్రామ రైతులు ఆదివారం పుంగనూరు వెళ్లి రామచంద్ర యాదవ్‌ని కలిసి అభినందనలు తెలియజేశారు. రామచంద్ర యాదవ్ నాయకత్వంలో హైవే పై నిరసన కార్యక్రమం వలన రాష్ట్ర ప్రజలందరికీ రైతుల ఆవేదన అర్థమైందన్నారు. అందుకు కృతజ్ఞతగా రామచంద్ర యాదవ్‌ని కలవడం జరిగిందని రైతులు తెలిపారు. ఎంతో మంది నాయకులు ఉన్నా రైతుల సమస్యలు పట్టించుకోలేదని, అలాంటి సమయంలో ఎంతో ధైర్యంతో హైవే మీద నిరసన కార్యక్రమం ప్రశాంతంగా జరిపినందుకు రామచంద్ర యాదవ్‌ని ఎప్పటికీ మర్చిపోలేమని రైతులు తెలిపారు. త్వరలో ప్రభుత్వం గాని తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరాటం చేద్దామని రైతులకు హామీ ఇచ్చారని, దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు నాయకత్వం వహించారు. రామచంద్ర యాదవ్‌ని రైతులు ఘనంగా సన్మానించారు. రామచంద్ర యాదవ్ కూడా మహిళలను, రైతులకు బట్టలు స్వీట్లు దేవుని పటంతో అందరిని ఘనంగా సన్మానించారు. రైతులు ఎంతో ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో సవరం పెద్ద వెంకటరావు, అల్పూర్ కృష్ణారెడ్డి, బ్రహ్మారెడ్డి, బొమ్మిరెడ్డి అశోక్‌రెడ్డి, ఒప్పనబోయిన ప్రసాద్, గోపిశెట్టి అరుణ, రాజశేఖర్‌రెడ్డి, షేక్ వలి, పిగిలి శ్రీను, ఓరా శ్రీనివాసరావు, చుండూరు శ్రీనివాసాచారి, ఎస్టి నాయకుడు కత్తి బాలకోటయ్య, మల్లవరపు శ్రీనివాసులు, సవరం వెంకటేశ్వర్లు, రేగలగడ్డ రమణమ్మ, పోటు అలివేలమ్మ, రైతులు పాల్గొన్నారు.







# ఘనంగా దండపాటి హన్విక జన్మదిన వేడుక

## నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలంటూ పలువురు ఆశీర్వచనాలు

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 6)**

మార్కాపురం మండల పరిధిలో గల నికరంపల్లి గ్రామ వాస్తవ్యులు దండపాటి శ్రీనివాసరెడ్డి, లక్ష్మీల ముద్దుల కుమార్తె హన్విక మొదటి సంవత్సర జన్మదిన వేడుకలు ఆదివారం వారి స్వగృహం నందు ఆట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా మాజీ డిఆర్‌యుసిసి మెంబర్ ఎం.ఎస్ రెడ్డి హాజరై హన్విక చేత కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రత్యేక బహుమతులను అందించారు. ఈ వేడుకల్లో ప్రముఖ న్యాయవాది గెల్లి చౌడేశ్వరావు, రాచమడుగు బాలకృష్ణ, మూల ఎల్లారెడ్డి, దుర్గ, నాగేశ్వర్‌రెడ్డి, సాయి సర్వేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

# జులై 9 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## సిఐటియు విజ్ఞప్తి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 6)

ఈ నెల 9న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక జాతా ఆదివారం ఉదయం పొదిలి పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా మార్కాపురం అడ్డరోడ్ సెంటర్‌లో సివిల్ సప్లై హమాలీలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం రమేష్ మాట్లాడుతూ కార్మికులకు వ్యతిరేకమైన లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని, 8 గంటల పని విధానంలో మార్పు తీసుకొచ్చి 12 గంటల చేయడాన్ని ఆయన వ్యతిరేకించారు. అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించి అమలు చేయాలని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేత చట్టాన్ని మార్పు చేయాలని అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల కు లాభం చేకూర్చేందుకు వ్యవహరిస్తోందని ఆరోపించారు. కార్మిక వర్గం బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్స్ గా తీసుకురావడంపై వ్యతిరేకించారు. కార్మిక వ్యతిరేక కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతన చట్టాన్ని, సమ్మె చేసే హక్కును, హరించే విధంగా, కార్మికులను యజమానులకు బానిసలుగా తయారు చేసే చర్యలు మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్కీముల్లో పనిచేస్తున్న స్కీం లో పనిచేస్తున్న స్కీం వర్కర్లందరినీ రెగ్యులర్ చేయాలని, కార్మికులుగా గుర్తించి కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ వారికి వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలు బిఎస్ఎన్ఎల్, ఇన్సూరెన్స్, పోస్టల్, రైల్వే, స్టీల్ ప్లాంట్ సంస్థలను కార్పొరేటర్ సంస్థలకు కట్టబెట్టి, కార్మికులకు ఉపాధి దూరం చేసే చర్యలకు మోడీ ప్రభుత్వం మానుకోవాలని అన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ మానుకోవాలని అన్నారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, కాంట్రాక్టర్ ఔట్సోర్సింగ్ కార్మికుల చేతవెట్టి చాకిరి మానుకొని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలను కూడా అమలు చేయాలని, ఉపాధి హామీ పని రోజులు పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లానాయకులు పి రూబెన్, ఆర్ మాలకొండయ్య, పి నరేంద్ర, పొదిలి నాయకులు కె శేషయ్య, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.




# తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి స్వామి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య

(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జులై 6)

తొలి ఏకాదశి పండుగ సందర్భంగా కొండపి మండలం పెట్లూరులో వేంచేసి ఉన్న సహజానంద భారతి స్వామి దేవాలయం నందు, మర్రిపూడి మండలం జువ్విగుంటలో వేంచేసి ఉన్న మొగలిపూరి దత్తాత్రేయస్వామి ఆలయం నందు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత వారికి ఆలయ పూజారులు, నిర్వాహకులు వారికి పూమాలలు వేసి శాలువాలు కప్పి ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు ఆలయ అర్చకులు వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.









# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జులై 6)

భారత దేశపు దళిత తొలి మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 39వ వర్ధంతి కార్యక్రమాన్ని దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం దళిత బహుజన భీమ్సేన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మొదటిగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని బాబు జగ్జీవన్ రామ్ దళిత కుటుంబంలో జన్మించి కష్టపడి చదువుకొని మాజీ ఉప ప్రధాని స్థాయికి ఎదిగి స్వాతంత్ర ఉద్యమంలో స్వాతంత్రం కోసం పనిచేసి ఈ దేశానికి సేవ చేయటం గర్వంగా ఉందని అన్నారు. దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం సమానత్వం కోసం సమాజంలో అణగారిన కులాల హక్కుల కోసం సంక్షేమం కోసం వారి అభ్యున్నతి కోసం కృషి చేసిన సంఘసంస్కర్త స్వతంత్ర సమరయోధుడు ఈ దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ అని కేంద్రంలో అనేకమైన మంత్రి పదవులు చేపట్టి ఆ పదవులకు వన్నెతెచ్చిన రాజకీయ నాయకుడు బాబు జగ్జీవన్ రావు అని ఆయన అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జమ్మలమడక మాజీ ఎంపీటీసీ పరిమళ రాజారావు. సీనియర్ దళిత నాయకులు మాచవరపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కాటూరివారిపాలెంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 6)

నగర పంచాయతీ పరిధిలోని కాటూరివారిపాలెం గ్రామంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం సుపరిపాలన తొలి అడుగు కూటమి ప్రభుత్వం కార్యక్రమాన్ని స్థానిక నాయకులు నిర్వహించారు. ఈ సంవత్సరకాలంలో రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి చేసిన కృషిని ప్రజలకు వివరించారు. అనంతరం ఇంటింటికి తిరిగి వారికి ప్రభుత్వం చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో 18, 19వ వార్డు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, 63వ యూనిట్ ఇంచార్జ్, మండల తెలుగు యువత అధ్యక్షుడు పోపూరి నరేష్ బాబు, 19వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ మామిళ్ళపల్లి వెంకటేశ్వర్లు, 18వ వార్డు బూత్ కన్వీనర్ ఉప్పు వెంకట బాబు, 19వ వార్డు బూత్ కన్వీనర్ పోల్ దాస్ శ్రీను, కెఎస్ఎస్ మహిళా సభ్యురాలు కంచర్ల సునీత, ఐటీడీపీ అధ్యక్షులు రావిపాటి ఆంజనేయులు, తెలుగుదేశంపార్టీ నాయకులు రావిపాటి అశోక్, పోక శ్రీను, 18వ వార్డ్ జనరల్ సెక్రెటరీ చెన్నారెడ్డి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కందుల ఆదేశాలతో ఇంటింటికి టీడీపీ నేతలు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 6)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అదేశాల మేరకు ఆదివారం పట్టణంలోని బూత్ నెంబర్ 229, 226 నందు సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని పొదిలి ఏఎంసి ప్రతిపాదిత ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి గడిచిన ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను తెలియజేసే కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బయ్య, భాష, సుభాని, తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు

బాబు జగ్జీవన్ రామ్



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 6)

బడుగుబలహీన వర్గాల హక్కులు, అభివృద్ధి కోసం విశేష కృషి చేసిన మహనీయులు మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ అని పొదిలి ఎంఆర్‌పిఎస్ నాయకులు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎబిఎం పాఠశాల ఆవరణలో గల డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నవాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అసమానతలు లేని సమాజం కోసం జగ్జీవన్ రామ్ ఎంతో పరితపించారన్నారు. ఆ మహనీయుని వర్ధంతిని జరుపుకోవడం మనందరి బాధ్యత అన్నారు. వారు చూపిన బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల నాయకులు వేల్పుల సురేష్, బుదాల బెంజమెన్, కొమ్ము శామ్యూల్, తంగిరాల ఆఫ్రెస్, కరాటపు ఇసాక్, ఆదిమూలపు రవి, మల్లెల శ్యామ్, గజ్జా ఇమ్మానుయేలు, గజ్జా చిన్న బాలసాని జుడ్సన్, వేల్పుల చైతన్య, వేల్పుల ఎలీషా, తదితరులు పాల్గొన్నారు.

# పొదిలిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 6)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అదేశాల మేరకు ఆదివారం పొదిలి బూత్ నెంబర్ 218 నందు సూపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, బూత్ కన్వీనర్ అంకిత మోహనరావు, బూత్ అధ్యక్షులు షేక్ జిలాని, నాయకులు కారంశెట్టి కిషోర్, షేక్ ఖాదర్ బాషా(గడ్డ), తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధుడు బాబు జగ్జీవన్ రామ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 6)

సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధుడు డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ అని వైసిపి ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానంద రెడ్డి అన్నారు. బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని వైసిపి కార్యాలయం నందు ఆ పార్టీ ఒంగోలు అసెంబ్లీ సమన్వయకర్త చుండూరి రవిబాబు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పలువురు వైసీపీ ప్రజా ప్రతినిధులు పాల్గొని జగజ్జీవన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇండో పాక్ యుద్ధంలో ఆయన చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు. స్వాతంత్ర సమరయోధులుగా, పోరాటయోధులుగా, రాజకీయ వేత్తగా ఆయన దేశానికి విశేష సేవలు అందించారన్నారు. ఆ సంస్కరణలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం కొనసాగిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి అదెన్న, మాదాసి వెంకయ్య, సిటీ ప్రెసిడెంట్ కటారి శంకర్, లీగల్ సెల్ అధ్యక్షులు నగిరికంటి శ్రీనివాసరావుతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజల్లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి దంపతులు

## రామలింగేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వేలాదిగా తరలివచ్చిన భక్తులు

## భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించిన అధికారులు

## అధికారులను అభినందించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 6)

తొలి ఏకాదశి పండుగ సందర్భంగా వినుకొండ కొండపై వేంచేసియున్న శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని ఆదివారం ఉదయం ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు, లీలావతి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన చీఫ్ విప్ జీవి దంపతులను ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. శ్రీ రామలింగేశ్వర స్వామికి విశేష పూజలు నిర్వహించి వినుకొండ నియోజకవర్గంలో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో సుఖంగా వర్ధిల్లాలని కోరుకుంటూ స్వామివారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవి మాట్లాడుతూ వినుకొండ కొండకు చారిత్రక చరిత్ర కలిగి ఉందని, త్రేతా యుగంలో సాక్షాత్తు శ్రీరామచంద్రుడు రామలింగేశ్వర స్వామి ప్రతిష్టించారని, రావణుడు సీతమ్మవారిని అపహరించుకో వెళుతుండగా జటాయువు ద్వారా రామచంద్ర ప్రభు సీతమ్మ జాడను విన్నాడని అందుకు విన్న కొండగా ప్రసిద్ధిగాంచింది అన్నారు. వినుకొండ రామలింగేశ్వర స్వామి కొండ అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ఆలయ పునర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు ?2 కోట్లు నిధులు ఇవ్వటం జరిగిందని నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. రామలింగేశ్వర స్వామి ఆలయ పునర్మాణం తో పాటు ఘాట్ రోడ్డు నిర్మాణం సంపూర్ణంగా పూర్తి చేస్తామన్నారు. చారిత్రాత్మక చరిత్ర కలిగిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని ఒక పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్ది ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని తెలిపారు. ఘాట్ రోడ్డు, మెట్ల మార్గం తో పాటు, కొండ చుట్టూ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ చరిత్రకు సంబంధించిన దేవతామూర్తుల ప్రతిమలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రామలింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణం ప్రజలందరి భాగస్వామ్యంతో పూర్తి చేస్తామని తెలిపారు. స్వామివారిని దర్శించుకునేందుకు వేలాదిగా తరలివచ్చిన భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించిన మునిసిపల్, పోలీస్, దేవాదాయ, వివిధ శాఖల అధికారులను ఆయన అభినందించారు. భక్తుల సౌకర్యార్థం స్వచ్ఛందంగా సేవలు అందించడంతోపాటు, కొండపై వేలాది మంది భక్తులకు భారీ అన్నదానం, త్రాగునీటి సౌకర్యం, తీర్థ ప్రసాదాలు, తగిన ఏర్పాట్లు చేసి సేవలందించిన స్వచ్ఛంద సంస్థలకు ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జి డి సి సి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# కరేడు నిర్వాసితులకు అండగా మేముంటాం న్యాయపోరాటం చేస్తాం

## ఐలు అఖిలభారత అధ్యక్షులు సుంకర రాజేంద్రప్రసాద్



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 6)

రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా, ఈ కాలంలో భూమి మాదే ఊరు మాదే అని కరేడు రైతులు, వ్యవసాయ కూలీలు, మత్స్యకారులు, గిరిజనులు మహిళలు చేస్తున్న ప్రజా పోరాటానికి, అండగా మీతో కలిసి న్యాయపోరాటం చేయటానికి సిద్ధంగా ఉన్నామని అందుకోసమే మీ గ్రామాలు పర్యటన చేస్తున్నామని ఆల్ ఇండియా లాయర్ యూనియన్ (ఐ లు) అఖిల భారత అధ్యక్షులు సుంకర రాజేంద్రప్రసాద్ అన్నారు. గత కొంతకాలంగా ఇండోసోల్ కు వ్యతిరేకంగా మీరు చేస్తున్న ప్రజా పోరాటం మొత్తం సమాజం చూస్తుందని అన్నారు. ప్రకాశం నెల్లూరు జిల్లాలలో విశాలంగా బీడు భూములు ఉంటే అలాంటి వాటిని వదిలి, ఇంతటి పచ్చని పంటపొలాలను ఇండోసోల్ కోసం తీసుకోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. గతంలో జగన్ ప్రభుత్వం ఇండోసోల్ కి భూసేకరణ చేస్తుంటే, ఇండోసోల్ జగన్ బినామీ సంస్థ అని అన్న కూటమి పార్టీలు, ఇప్పుడు ఇండోసోల్ సంస్థ ను భుజాన వేసుకొని మోస్తున్నారని, ఎందుకు అని ప్రశ్నించారు. దీని వెనక ఆంతర్యం కరేడు పచ్చని పొలాలలో అపారమైన ఖనిజ సంపద ఉందని, అందుకోసమే కరేడు ను ఇండోసోల్ ప్రాజెక్టుకు ప్రభుత్వం ఎంపిక చేసిందిన్నారు. ఆదివారం ఉదయం నుండి భూ సేకరణ, నిర్వాసిత ప్రాంతాలలో 21 మంది హైకోర్టు అడ్వకేట్లు, పౌర హక్కుల సంఘం, ఏపీ సి ఎల్ సి నాయకులు సుంకర రాజేంద్ర ప్రసాద్‌తో కలిసి ముందుగా కరేడు రామకృష్ణాపురం గిరిజనులతో ఈ సందర్భంగా రామకృష్ణాపురం గిరిజన మహిళలు పొన్నం రామలక్ష్మమ్మ, జగన్నాథం శేషమ్మ, కత్తి సుజాత మా కాలనీ పోరాటాలతో ఏర్పడిందని, పోరాడి నిలబెట్టుకుంటాం కానీ, ఎక్కడినుండి వెళ్లేది లేదని తేజ్ వీరిని ఉద్దేశించి ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లూరి మాధవరావు మాట్లాడారు. మీరు గత నెల 29వ తేదీన చేసిన జాతీయ రహదారి దిగ్బంధనం, ఈనెల 4న గ్రామసభలో మీరు ప్రదర్శించిన పోరాట పట్టిమ దీనినే కొనసాగించాలని న్యాయవాదులుగా , న్యాయ పోరాటానికి మేకుతో కలిసి నడుస్తామని, అందుకే మీ దగ్గరకు వచ్చామని అనంతరం అలగాయపాలెం, బట్టి సోమయ్యపాలెం, టెంకాయ చెట్ల పాలెం, చిన్న పల్లెపాలెం, పెద్దపల్లి పాలెం తదితర చోట్ల మత్స్యకారులతో, నర్సరీలలో పనిచేస్తున్న మహిళలతో కలిసి మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. నర్సరీ మహిళలు మాట్లాడుతూ కరేడు నర్సరీ లోనే ప్రకాశం జిల్లా కంతా సరుగుడు, జామాయిల్ నారు సరఫరా చేస్తామని, ఇక్కడ పండించిన కూరగాయలనే రెండు జిల్లాలకు ఎగమతి చేస్తావని తెలిపారు. మత్స్యకారులు మాట్లాడుతూ మమ్మల్ని ఎక్కడికి తరలించినా, మేము చావనైనా చస్తాము గాని మరో ప్రాంతానికి వెళ్ళమని తేల్చి చెప్పారు., సముద్రానికి మాకు ఎంతో అనుబంధం ఉందని మమ్మల్ని గ్రామం నుండి పంపినా, సముద్రాన్ని పంపలేరు కదా అని అని తెలిపారు.సముద్రాన్ని, మత్స్య సంపదను వదిలి మేము ఉండలేము అని అన్నారు. ఊరు ఖాళీ చేయము. భూములు ఇచ్చేది లేదని చెప్పారు. మీరు పోరాడండి. మీకు అవసరమైన న్యాయ సలహాలు, కింది కోర్టులో హై కోర్టులో మేము సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కటారి అజయ్ కుమార్, కందుకూరు నియోజకవర్గ నాయకులు జి వెంకటేశ్వర్లు, ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవి బి కుమార్, నాయకులు పొట్లూరి.రవి, గ్రామ నాయకులు అజిత్ రెడ్డి, మాలకొండ రెడ్డి, జయరామిరెడ్డి, రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com